

గీతాపారాయణ అప్పుడే ముగించుకొని వరండాలో కొచ్చిన జగదాంబగారు, యెదురుగా నిలబడ్డ వ్యక్తిని చూసి నిశ్చేష్టులయ్యారు!

"ఏంటమ్మొగోరూ? అట్టా సూత్తారు! నేను-యీరయ్యని." కుడిచేత్తో మీసం మెలిపెడుతూ అన్నాడు రౌడీ వీరయ్య.

"నువ్వా వీరయ్యా!-యెప్పు డొచ్చావ్ జైల్లోంచి?" ఆమె మాటల్లో తొట్రుపాటూ, ముఖంలో కలవరం బయలుదేరాయ్.

"ఇయ్యాల పొద్దునే అమ్మగోరూ!-అప్పిగా డేడీ?" వాడికళ్ళు యింటి నలుమూలలూ వెతుకుతున్నాయ్.

"అబ్బాయి స్కూలుకు వెళ్ళాడు. కూర్చో. నిలబడే వున్నావేం! భోజనం చేస్తావా?"

"ఏంటీ! బడికిపోయాడా? ఆడి బడి యెక్కడం డమ్మగోరూ?"

"ఇక్కడికి కాస్తదూరమే. గాంధీపురంలో వుంది."

"ఎప్పు డొత్తాడండీ?"

"ఓరి నీ ఆరాటం మండ! కొడుకును చూద్దువుగానిలే. ముందు భోజనం చెయ్యి. పెరట్లోకి పోయి కాళ్లూ చేతులూ కడుక్కురా."

"నా కిప్పుడు కూడొ ద్దమ్మగోరూ. ఆ డెప్పు డొత్తాడో సెప్పండి."

"అబ్బాయి చీకటిపడితేగాని రాడు వీరయ్యా. బడి వదిలిన తర్వాత దుర్గా అగ్రహారం వెళ్ళి సోమయాజులగారి ఇంట్లో సంస్కృతపాఠం నేర్చుకొని రాత్రికిగాని యింటికి చేరడు."

"ఆడికి యియ్యన్నీ యెందు కమ్మగోరూ!"

"అదేంటి వీరయ్యా అలా అంటావ్? పాపం! లచ్చి చచ్చి యే లోకాన వుందో గాని, 'అమ్మగారూ అప్పిగాడ్ని మీ చేతుల్లో పెడుతున్నా. నా కొడుకును యెట్టా చూసుకుంటారో యేమో? అప్పిగాడ్ని జడ్జి చెయ్యాల' అంటూ కళ్లు మూసింది."

"ఏంటీ! యీడ్ని జడ్జి చెయ్యాలా? ఆడి బడెక్కడో సెప్పండి. పోయి నా అప్పిగాడ్ని తీసుకుపోతాను."

"ఏమిటి వీరయ్యా నువ్వనేది? కుర్రాడ్ని తీసుకుపోతావా? ఎక్కడికి?"

"ఎక్కడి కేంటండీ? మా యింటికి."

"తీసుకెళ్ళి యేం చేస్తావ్?"

"ఏం చేత్తా నేంటండీ?" యేదో వకటి సేత్తాను."

"ఆ యేదో వకటి యేమిటో నే చెప్పనా వీరయ్యా? - దొంగతనాలు నేర్పుతావ్?- అంతేగా! లచ్చి మొత్తుకుంటూనే వుండేది! పాపం! 'అమ్మగారూ! నా మొగుడి సంగతి తెలియదా! ఆడు పచ్చి దొంగ, ముండల ముఠాకోరు, ఖూనీ కూడా చేసి యెదేళ్ళ జైలు

కెళ్ళాడు' నా కొడుకును నా మొగుడు చెంతకు చేరనివ్వకండి, నా రెక్కలమ్మి మీకు సేవ చేశాను నా మొగుడు జైలు నుంచి తిరిగి వచ్చాక ఆడికి నా కొడుకు ముఖంకూడా చూపించకండి' అంటూ పుట్టెడు దుఃఖంతో కళ్ళు మూసింది। వాడ్ని నువ్వు తీసుకు వెళ్ళడానికి వప్పుకోను."

"ఏం టమ్మగోరూ' యిసిత్రంగా వుందే। – అప్పిగాడు నా కొడుకు ఆ పిచ్చినాయల యేం సెప్పిందో నా క్కక్కరనేదు ఆడ్ని నా కప్ప గెయ్యాల్పిందే।''

'వీరయ్యా। మొండిపట్టు పట్టకు రాత్రి యే యింట్లో కన్నం వెయ్యక పోయినా ప్రొద్దుటే నీకు సారాడబ్బులికి గతిలేదు। కుర్రాడి జీవితం యెందుకు పాడుచేస్తావ్। కుర్రాడికి దొంగతనాలు నేర్పి ఆ సంపాదనమీద బ్రతుకుదామను కుంటున్నావా? నా మాట విను, నాకూ సంతానం లేదు కుర్రాడు మాలో వకడుగా మసులుతున్నాడు పైగా చదువులో కుర్రా డెంత చురుకైనవాడో తెలుసా వీరయ్యా। – నాల్గోక్లాసు చదువు తున్నాడు। సుమతీ, వేమన శతకాల పద్యాలన్నీ వాడికి కంఠస్థమే। భగవద్గీతలో మూడధ్యాయాలు పూర్తిగా అప్పగించేస్తాడు। కుర్రాడి భవిష్యత్తును పొట్టన బెట్టుకోకు వీరయ్యా। లచ్చికి నే నిచ్చినమాట నేను నిలబెట్టుకో వాలిసిందే।– కుర్రాడ్ని జడ్జీ చెయ్యాలి సిందే."

"ఆఁ। చేశారు – జడిజీ – యెందుకూ। అందర్నీ జైల్లోకి నూకమనా? రేపు మీ కడుపున కోకాయి పుడుతే యీడ్ని గజ్జికుక్కను యిసిరినట్టు రోడ్డుమీద కిసురుతారు''


ఈ మాట కామె నెవరో కొరడాతో కొట్టిన ట్లయింది'

"ఛీ'–పాపీ, నీచపు మాటలు మాట్టాడకు బంగారంలాంటి కుర్రాడ్ని బడా చోర్‌ను చేసి, లచ్చి ఆశల్ని నాశనం చేద్దామనుకుంటున్నావా? వీల్లేదు అనాధుల్ని చూసే దిక్కులేక అలమటిస్తూ వుంటే, వాడి ప్రాణానికి నువ్వెక్కడ దాపురించావురా? త్రాష్టుడా' – ఛీ। – అవతలకు నడు నువ్వు తల బ్రద్దలు కొట్టుకున్నా – వాడ్ని నీ కప్పచెప్పను" ఆమె దుఃఖంతో రివ్వున వెనక్కు తిరిగింది

"ఏంటమ్మోవ్, సూత్తుంటే మరీఇదిగా వుందే। – నా సంగతి మీ రెరగరు–నే నాట్టే మంచోణ్ని కాదమ్మోవ్' – అప్పిగా డెక్కడున్నా సరే యెత్తుకు పోతా। – సూత్తారుగా నా తడాఖా।'' భుజంమీది తువాలు వక్కసారి దులిపి గడప దాటాడు వీరయ్య

* * *

సాయంత్రం 4–30 గంట లయింది ఆలు మెయిను మిడిల్‌స్కూ గేటు




వద్ద దొంగచూపుల్తో తిరుగుతున్నాడు వీరయ్య – కోడిపిల్లని యెగరేసుకెళ్ళే డేగలా

ఇంతలో యెవరో సూటు వేసుకున్న వ్యక్తి అటుగా వచ్చాడు

"ఏరోయ్'– ఇక్కడ నిలబడ్డావ్ ?" ఆ వ్యక్తి తిన్నగా యితనివద్దకె వచ్చి అడిగాడు

"ఏం లేదండి – ఏం లేదండి" తబ్బిబ్బయ్యాడు వీరయ్య

గంట కొట్టడం–బిలబిలమంటూ పిల్లలంతా బయటకి రావడం జరిగింది

"ఎవరైనా కుర్రాడు కావాలా ?"

"మరేనండి మరేనండి" ఆ పిల్లల్లో తన కొడుకు కెవరో పోల్చుకోలేక నిలబడ్డాడు – వీరయ్య

"ఎవరూ ?"

"మరికంటే నండి, జగదాంబగారి అబ్బాయి కావాలండి ఆ శ్యామ్మగోరు పిచ్చుకురమ్మన్నారండి"

'అయితే యిక్కడే నిలబడ్డావేం ? చూడు ఆ ముందుపోతున్న కుర్రాడతనే అడుగో నల్లనిక్కరూ తెల్లచొక్కా "

"ఆ ఆ చూశానండి"

* * *

"ఏంట్రా నీగోల నువ్వు నా కొడుకువురా – కాదంటా వేంటి ?" కుర్రాడి చొక్కా పట్టుకొని గుంజుతూ అన్నాడు వీరయ్య

"ఛి ఛీ రాస్కెల్ నువ్వు నాకు తండ్రి వేమిటి ? మా నాన్నగారు సిటీ మాజస్ట్రేటు గంగాధరరావుగారు"

"ఏరె, వరె యేంట్రోయ్ – పింజారీ యెదవ మీనాయన మాజస్ట్రేటు నువ్వు జడిజి – అరె దొరపండునాగ యెంత యెర్రగా వున్నావురా గొప్పింటోళ్ళ

బుల్లోడినాగ వున్నావురా పోలీసోళ్ళతో యింగిలిపీసులో మాట్టాడేసి — అదలు గొట్టెయ్యిరా ''

"ఏమిటిది బ్రూట్ నన్నొదులు"

"ఏటీ — గిడసబారినావే!" — చెంప ఫెళ్లు మంది

"బాబోయ్ — అమ్మోయ్ — వీ డెవడో నన్ను కొడుతున్నాడు — రక్షించండి — రక్షించండి," పులినోట బడ్డ మేకపిల్లలా గోలచేయడం ప్రారంభించాడు రవి

"ఏందిరా యీరయ్యా! యేడ్నుంచో కుఱ్ఱాణ్ణి తెచ్చి గోల సేత్తావ్! తాగినోడివి వోమూల వడివుండరా" పక్కింటి నాంచారమ్మ తడికి తోసుకొని లోపలి కొచ్చి అంది

''నువ్వూరుకోయే ముసలిముండ యీడు నా కొడుకు కాదంటదే!''

''సరే యీరయ్యా! యీడు నిజంగా నీ కొడుకేనట్రా! ఆ కుఱ్ఱాడి కళ్ళల్లోకి చూస్తూ అడిగింది పండుముసలి నాంచారమ్మ

"మీ అమ్మగారు పిలుస్తున్నా రని చెప్పి తీసుకొచ్చి యిక్కడ నన్ను కొడ్తావా! యిదంతా నా జేబులోని యీ పర్సు కాజెయ్యాలనా? — మా నాన్నగారికి తెలిస్తే — పిల్లల్ని యెత్తుకుపోయి, డబ్బూ నగలూ కాజేసేవాళ్ళకి యేళ్ళాది జైలు వేస్తారు — తెలుసా"

"పోరా పింజారీ యెదవ — నన్ను జైల్లో యేయిత్తావా? — చూడరా నిన్నేం చేత్తానో!" చిరుతపులిలా ఆ కుఱ్ఱాడిపై లంఘించబోయాడు

ఇంతలో ఆ తడికతలుపు తోసుకుంటూ అమాంతం ముగ్గురు పోలీసులూ సబ్-యినస్పెక్టరూ లోనికి వచ్చి రౌడీ వీరయ్య పెడరెక్కలు విరిచి కట్టి బయటకు లాక్కొచ్చారు!

వాళ్ళతోపాటు కుఱ్ఱాడూ బయటకు వచ్చాడు ఎదురుగా నిలబడ్డ తండ్రిని చూసి "నాన్నా! నాన్నా!'' అంటూ వెళ్ళి అమాంతం కౌగలించుకున్నాడు

"రాస్కెల్! యెంతపని చేశావ్? — నా కొడుకును యెత్తుకొస్తావా?" సిటీ మాజస్ట్రేటు గంగాధరరావుగారు కొడుకును అమాంతం యెత్తుకొని కందిన చెంపను నిమురుతూ అన్నాడు

"మీ అబ్బాయి యేంటండీ? — యీడు అప్పిగాడు — నా కొడుకు''

నోర్మూయ్ రాస్కెల్!' పక్కన వున్న కానిస్టేబులు పక్కబోటు పొడిచాడు

"నువ్వూరుకోవయ్యా కానిస్టేబూ — ఆడు నా కొడుకే"

"మళ్ళీ అదేమాట! — పుండాకోర్ ఈ అబ్బాయి సిటీ మాజస్ట్రేటు గంగాధర రావుగారి అబ్బాయి" చేతులకి బేడీలు వేస్తూ సబ్ యినస్పెక్టరు అన్నాడు

''అదేంటో నా కేటెరిక! — జగదాంబ గారి అబ్బాయి కావాలంటే — ఆ గాంధీపురం బడికాడ — ఆయినెవరో చెప్పిండు"




"జగదాంబగారి అబ్బాయిని యెత్తుకు పోదా మనుకున్నావా?"

"ఎత్తుకుపోవడ మేటండీ! ఆడు నా కొడుకు జగదాంబగారేపోరాపో అంది"

"ఆవిడ యీమాట యెందుకన్నది"

వా డేదో చెప్పబోయి యెదురుగా వస్తున్న జగదాంబగారిని చూసి "అదుగో ఆవిడే వస్తోంది అడగండి." అన్నాడు

జగదాంబగారితో కూడా ఆమె లాయర్ తమ్ముడు దుర్గాదాసూ, మరో చిన్న కుర్రాడూ వచ్చి యెదురుగా వున్న మాజస్ట్రేటు గారికి నమస్కరించి నిలబడ్డారు

"తమరు సావధానంగా వినాలి విషయము అంతా నే విశదీకరిస్తాను" దుర్గాదాసు అన్నాడు మాజస్ట్రేటుగారితో

"ఇదుగో యీయనే జగదాంబగారి అబ్బాయి—ఆడే - ఆ నల్లని నిక్కరూ, తెల్లచొక్కా వేసుకున్న కుర్రాడు అని నాతో చెప్పాడు' వుడుకుతూ చూస్తూ అన్నాడు వీరయ్య

"ఏమిటి దాసూ! మీరు చెప్పారా?"

"ఇంకో విషయం – తమ పిల్లాడ్ని వీరయ్య యెత్తుకొనిపోయి తూర్పువీధిలో వున్న యీ గుడిసెలో వుంచి పెట్టి ఫోనులో ఈ దాసుగారే నాతో అన్నారు నేను వెంటనే ఆ విషయం మీతో చెప్పాను తమరు ఆదరాబాదరా పోలీసు స్టేషన్కు వచ్చారు" పోలీసు సబ్ యినస్పెక్టరు జరుగుతున్న విచిత్రానికి మరో చిత్రం జోడించి చెప్పాడు!

"ఏమిటి మిస్టర్ దాసూ!" మాజస్ట్రేటుగారు సూటిగా చూస్తూ అన్నారు

"అంతా తమకి విన్నవిస్తా వీడు ఈ వూళ్ళో చాలా పేరుమోసినవాడు ఏడేళ్ళ క్రితం హత్యకూడా చేసి జైలుకు పోయాడు! వీడిపెళ్ళాం లచ్చి మా అక్క

గారు — జగదాంబగా రింట్లో పనిపాటలు చేసుకుంటూ బ్రతికేది. పాపం! లచ్చి మహాయిల్లాలు. వీడు యెన్ని ఘోరాలు చేస్తున్నా భరించి — అన్నిటినీ అనుభవిస్తూ, ఈవక్క-కొడుకునీ చూసుకుంటూ మా అక్కగారి యింట్లో వుండేది." అతని మాటల కంతరాయంగా అందరూ జగదాంబగారివంకా, ప్రక్కనే వున్న కుర్రాడివంకా చూశారు. జగదాంబ గారు బటబట కన్నీరు కారుస్తూ నిలబడింది!

"అయిదేళ్ళ క్రితం" మళ్ళీ ఆరంభించాడు దాసు —

"రక్తగ్రహణితో లచ్చి పాపం! — మా అక్కగా రింట్లోనే చచ్చిపోయింది! దాని ప్రాణమంతా ఈ కొడుకుపైనే వుంది! తన కుర్రాడ్ని యిక నుండీ మా అక్కగారే చూడాలనీ, తనకొడుకు జడ్జీ అవగా చూడాలనే కోరికే, యింకా తన ప్రాణాన్ని యీ కట్టెనుండి వేరుచేయడము లేదనీ, యెన్నో జన్మ లెత్తి మా అక్కగారి ఋణం తీర్చుకుంటా ననీ, తన కొడుకును చదివించి జడ్జీ చేయించమనీ వేడుతూ, భోరున ఏడుస్తూ, ఏమైనా కుర్రాడ్ని తన మొగుడిచెంతకు చేరనివ్వవద్దనీ ప్రాధేయపడి, మా అక్కగారు 'సరే' అని మాటయిచ్చిన తర్వాత, ఈ లోకాన్ని వదిలి వెళ్ళిపోయింది." అందరూ సజలనేత్రులై నిలబడి వింటున్నారు.

"మా అక్కగారి సంగతి మీ కందరకూ తెలుసుగా — ఆమె మహాధార్మికురాలు. ఎన్నో శరణాలయాలు ఆమె చేయూతతో నడుస్తున్నాయ్. దీనజన సేవాపరాయణత గలది. మా బావగారు ఆ విమాన ప్రమాదంలో స్వర్గస్థులైననాటినుండీ ఆమె పారమార్థిక చింతతో, యీ అప్పిగాడ్ని చూసుకుంటూ అనంతమైన మాతృత్వాన్ని తనలో యిముడ్చుకొని కాలాన్ని యీడ్చుకొస్తోంది. ఆమె ఈ కుర్రాడ్ని సుపుత్రుడుగా చేసి, న్యాయపీఠంపై వాడ్ని అలంకరింపచెయ్యాలనీ, లచ్చికి యిచ్చిన వాగ్దానం నెరవేర్చుకోవాలనీ చూస్తున్నది! ఈ కుర్రాడుకూడా విషవృక్షంలోంచి అమృతబిందువు చిందినట్లు విద్యా వినయ సంపదలతో తోటి కుర్రాళ్ళలో మిన్నగా వున్నాడు.

"వీరయ్య జైలునుంచి తిరిగివచ్చి తన కొడుకును తనకు వప్పజెప్పమని తనతో పేచీ పెట్టుకున్నాడనీ, అవసరమైతే కుర్రాడ్ని యెత్తుకుపోయేందుకూ వాడు సిద్ధమేననీ, కుర్రాడు లేందే తను జీవించలేననీ, లచ్చికి తను చేసిన వాగ్దానం నెరవేర్చాలనీ, మా అక్కగారు మా యింటికి వచ్చి భోరున దుఃఖిస్తూ చెప్పింది." మాటల్లో దాసు కంఠం రుద్ధమైంది. సంబాళించుకొని మళ్ళీ ప్రారంభించాడు.

"ఇంతటిపునీతురాల్ని దుఃఖపెడ్తున్న వీడు ఘోరపాపి. ఆమెకు భయంలేదని వోదార్చి — అప్పిగాడ్ని స్కూలునుండి

ముందుగానే పిలిపించి మా యింట్లో వుంచాను కానీ, వీరయ్యలాంటి కిరాతకుడు అమాయిక సంఘంలో తిరుగుతున్నంతకాలం సంఘానికి భద్రత లేదు వీడ్ని సంఘంనుండి వేరు చెయ్యాలి అంటే మళ్ళీ వీడ్ని జైలుకు పంపాలి అనగా వీడు మళ్ళీ యేదో చేసి పట్టుపడాలి అయితే ఆ నేరం సంఘ భద్రతకు నష్టం రాకూడదు అందుకే చిన్న పన్నాగం పన్నాను ఎలాగూ వీడు తన కుర్రాడ్ని యెత్తుకుపోవాలనుకుంటున్నాడు గనుక – ఆ నేరన్నే మరోవిధంగా చేయిద్దా మనుకున్నాను చట్టరీత్యా తన కుర్రాడ్ని తను తీసుకుపోవడం నేరం కాదు – మరియొకరి కుర్రాడ్ని యెత్తుకుపోవడం నేరం' పట్టుబడితే అందుకు శిక్ష తప్పదు"

"అందుకా మీరు మా అబ్బాయిని జగదాంబగారి అబ్బాయి అని చెప్పింది"

'క్షమించండి! మీ అబ్బాయినే చూపించడంలో నా వుద్దేశం మాజస్ట్రేటుగారి అబ్బాయి అంటే పోలీసులు వెంటనే గాలింపు మొదలుపెడ్తారని, అదీగాక నేను ఆ వీరయ్యని అనుసరించి కుర్రాడి వునికిని తిరిగి ఆ పోలీసులకు ఫోనులో చెప్పాను"

''భలేవారండీ! యెంత పన్నాగం పన్నారు – మీ ధీశక్తి మెచ్చుకోతగింది వీడ్ని జైలుకు పంపాలిసిందే!'' సబ్ యినస్పెక్టరు దుర్గాదాసును అభినందిస్తూ అన్నాడు

అంతా వింటున్న వీరయ్య కళ్ళవెంట కన్నీరు తోరణంలా ప్రవహిస్తోంది!

"క్షమిక్షంచండి బాబూ క్షమించండి దౌర్భాగ్యుడ్ని ఇంతమంది మంచోళ్ళు నా కుర్రాడి క్షేమం చూస్తూవుంటే, గడ్డి తిని ఆడ్ని యెత్తుకుపోయి దొంగగా చేద్దా మనుకున్నాను అమ్మొగోరూ! అడు నా కొడుకుకాదు. మీ కొడుకే మీ దగ్గరే వుండనివ్వండి నా నీడకూడా వాడిమీద పడనివ్వను" అతడిలోని పరివర్తనకు అందరూ అచ్చెరువందారు

"వీరయ్యా నీలో కల్గిన మార్పు నాకెంతో సంతోషంగా వుంది కాని..." ఆమె ఆగింది

"చెప్పండొమ్మగారూ మీరు యేం చెప్పినా సరే, సేత్తాను మీ బంగారం లాంటి మనసు నొప్పించను సెప్పండి" అతడికళ్ళు దీనాలాపన చేస్తున్నాయ్

"ఏంలేదు వీరయ్యా కుర్రాడిపట్ల మరింత దృఢమైన బాంధవ్యాన్ని ఏర్పరుచుకో దల్చాను నీ కుర్రాడ్ని నాకు దత్తత యివ్వగలవా?'

వాడి సంభ్రమాశ్చర్యానందాలకు అవధుల్లేవు!

"ఏం టమ్మగోరు – నా కుర్రాడ్ని మీరు నిజంగా మా పాలిటి దేవత!–" ఆమె పాదాల్ని తన కన్నీటితోకడిగేందుకు వక్క–పెట్టిన ఆమెపాదాల ముందు పడ్డాడు – వీరయ్య!